MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | సోమవారం 24 మార్చి 2025 | పేజీలు : 4 | వెల : 3/-



## పార్లమెంటులో అరకు కాఫీ
# స్టాల్స్ ప్రారంభం

- సభాపతి ఆదేశంతో రెండు స్టాల్స్ ఏర్పాటుకు లోకసభ భవనాల డైరెక్టర్ కుల్ మోహన్ సింగ్ అరోరా ఉత్తర్వులు
- సంగం 1, 2 కోర్ట్ యార్డ్ వద్ద స్టాల్స్ ఏర్పాటు
- సోమవారం నుంచి ఈనెల 28 వరకు స్టాల్స్ ఏర్పాటుకు అవకాశం
- ఎంపీలు అల్పాహారం తీసుకునే సంగం కాంటీన్‌లో గిరిజన కోఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి న్యూఢిల్లీ**

అరకు కాఫీకి విస్తృత ప్రచారం కల్పించేందుకు లోక్ సభ స్పీకర్ అవకాశం కల్పించారు. ఈ నేపథ్యంలో పార్లమెంట్ లో సోమవారం ఉదయం అరకు కాఫీ స్టాల్స్ ఏర్పాటు అయ్యాయి. సభాపతి ఆదేశంతో రెండు స్టాల్స్ ఏర్పాటుకు లోకసభ భవనాల డైరెక్టర్ కుల్ మోహన్ సింగ్ అరోరా ఉత్తర్వులు ఇచ్చారు. దీంతో సంగం 1, 2 కోర్ట్ యార్డ్ వద్ద స్టాల్స్ ఏర్పాటు చేశారు. సోమవారం నుంచి ఈనెల - మిగతా3లో

# తాగునీటి ఎద్దడి కన్పించకూడదు

- తీవ్ర వడగాలులు వీచే ప్రాంతాల్లో మజ్జిగ కేంద్రాలు
- వడదెబ్బ మరణాలు లేకుండా చూడాలి
- ఎండ వేడిమి సమాచారాన్ని మొబైల్ ద్వారా ప్రజలకు సమాచారం
- వేసవి ప్రణాళికపై సమీక్షలో సీఎం చంద్రబాబు




**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనూ తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగు నీటి సమస్య కనిపించకుండా చూడాలని....అందుకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వేసవి ప్రణాళికపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌తో కలిసి అధకారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. తీవ్ర వడగాలులు వీచే ప్రాంతాల్లోని మార్కెట్లు, బస్టాండ్లు, కూలీ అడ్డాలు, ఇతర జన సమూహం ఉండే ప్రాంతాల్లో ప్రభుత్వ పరంగా చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. స్వచ్ఛందంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసే వారికి ప్రభుత్వ శాఖల పరంగా సహకారం అందించాలని సూచించారు. పశువులకు నీరు అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో రూ.35 కోట్లతో 12,138 నీటితొట్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు. కూటమి ప్రభుత్వం మనసున్న ప్రభుత్వం అనేది గుర్తెరిగి అధికారులు తమ ఆలోచనలను అమలు చేయాలని సీఎం అన్నారు. వేసవిలో పశువులు, పక్షుల దాహాన్ని తీర్చుకోడానికి ఇబ్బందులు పడకుండా సాధ్యమైనంత వరకు నీటి సదుపాయం కల్పించాలని అన్నారు. పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు చేయాలని, - మిగతా3లో

# దివ్యాంగ విద్యార్థులకు బ్యాంకు అకౌంట్‌లో పింఛన్ జమ

- అర్హత కలిగిన ఏ ఒక్కరి ఫించన్ తొలగించం
- కేంద్ర సహకారం తో రాష్ట్రంలో కొత్తగా 12 వృద్ధాశ్రమాలు
- మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి





**అంకుశం ప్రత్యేక ప్రతినిధి ఢిల్లీ**

బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టులో రేపు విచారణ జరగనుంది. జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ అగస్టిన్ జార్జ్ ధర్మాసనం విచారణ చేపట్టనుంది. ఇక, గత విచారణలో ఆపరేషన్ సక్సెస్..పేషంట్ డెడ్ అనే తీరు సరికాదని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు అనర్హత పిటిషన్ల పెండింగ్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అలాగే, ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, సెక్రటరీ, ఎన్నికల సంఘం, ప్రభుత్వానికి, హైకోర్టు రిజిస్ట్రార్‌కు నోటీసులు ఇచ్చింది. మార్చి 25లోగా నోటీసులకు

# అపార నష్టం.. ప్రభుత్వం ప్రతీ రైతును ఆదుకోవాలి

- వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.
- రైతులపై కూటమి ప్రభుత్వం కపట ప్రేమ చూపుతోందన్నారు
- రాష్ట్రంలో అకాల వర్షాల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
- రైతులకు ఇన్స్యూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలి
- రైతులను ఆదుకుంటామని హామీ
- ప్రభుత్వం ఆదుకోకపోతే రైతుల కోసం పోరాటం



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అనంతపురం**

ఏపీలో రైతులపై కూటమి ప్రభుత్వం కపట ప్రేమ చూపుతోందన్నారు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. రాష్ట్రంలో అకాల వర్షాల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇన్స్యూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలన్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్.. వైఎస్సార్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా తాతిరెడ్డిపల్లిలో అకాల వర్షం కారణంగా పడిపోయిన అరటి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా పంట నష్టపోయిన రైతులతో ఆయన మాట్లాడారు. పంట నష్టం కారణంగా వారి ఆవేదనను అర్థం చేసుకున్నారు. రైతులను - మిగతా3లో

## వైజాగ్ ఐపీఎల్ మ్యాచ్‌లో సందడి చేసిన
# గవర్నర్ అబ్దుల్ నజీర్

**గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ కు స్వాగతం పలికిన ఎసిఎ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కార్యదర్శి సానా సతీష్ బాబు**

**అంకుశం ప్రతినిధి విశాఖపట్నం మార్చి 24**

వైజాగ్ లో జరుగుతున్న ఐపీఎల్ మ్యాచ్లో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కుటుంబ సమేతంగా సందడి చేశారు ఢిల్లీ లక్నో జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్ చూడడానికి వైజాగ్ కి చేరుకున్నారు ఐపీఎల్ లీగ్ లో భాగంగా సోమవారం వైజాగ్ ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో - మిగతా2లో

THE ANDHRA CRICKET ASSOCIATION
ESTD : 1953



## విశాఖలో 30 మంది అనాథ చిన్నారులకు ఐపీఎల్ మ్యాచ్ చూసే అవకాశం కల్పించిన ఎసిఎ

అధ్యక్షులు కేసినేని చిన్ని రాజ్యసభ సభ్యులు కార్యదర్శి సానా సతీష్



# తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ హెచ్చరిక..

గత కొద్దిరోజుల నుంచి వాతావావరణంలో పెను మార్పులు చోటుచేసుకుంటున్నాయి. వారం రోజుల ముందు వరకు ఎండలు దంచికొట్టాయి. 40 డిగ్రీలకుపైనే ఎండలు పెట్టాయి. కానీ, ఇప్పుడు మాత్రం ఎండలు బాగా తగ్గాయి. అప్పుడప్పుడు వర్షాలు కూడా పడుతున్నాయి. అకాల వర్షాల కారణంగా రైతులు అల్లాడిపోతున్నారు. పంటనష్టం సంభవిస్తోంది. ఈ నేపథ్యంలోనే భారత వాతావరణ శాఖ తెలుగు రాష్ట్రాల ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. వచ్చే మూడు రోజులు తెలుగు రాష్ట్రాల్లో పలు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. అంతేకాదు.. తెలంగాణ వ్యాప్తంగా ఈ రోజు వర్షం పడే అవకాశం ఉందని వెల్లడించింది. అసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, ఖమ్మం, నల్గొండ, వరంగల్, జనగామ, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్‌తో పాటు మిగిలిన జిల్లాలకు కూడా ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వర్షాలు తగ్గిన తర్వాత మళ్లీ ఎండలు దంచికొడతాయని, 2-



3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని అంది. ఉత్తర కోస్తా , యానాంలలో ఈ రోజు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని తెలిపింది. రేపు, ఎల్లుండి పొడి వాతావరణం ఉంటుందని వెల్లడించింది. తర్వాతినుంచి ఎండలు మరింత పెరుగుతాయని పేర్కొంది. దక్షిణ కోస్తా, ఆంధ్రప్రదేశ్‌లలో ఈ రోజు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. ఒకటి రెండు చోట్ల ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. తర్వాతినుంచి ఎండలు పెరుగుతాయి. ఇక, రాయలసీమలోనూ ఈ రోజు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని చోట్ల ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉంది. ఈదురుగాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉంది. రేపటి నుంచి ఎండలు రెండు, మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉంది. కాగా, అకాల వర్షాలు, వడగండ్ల వాన కారణంగా వివిధ జిల్లాల్లో జరిగిన పంటనష్టంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. వడగళ్ల వాన కారణంగా కడప, అనంతపురం, సత్యసాయి, ప్రకాశం జిల్లాల్లోని 10 మండలాల్లో.. దాదాపు 40 గ్రామాల్లో పంటనష్టం జరిగిందని అధికారులు వివరించారు. తెలంగాణలోని కరీంనగర్ జిల్లాలోని 13 గ్రామాల్లో 336 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు.

# అపార నష్టం.. ప్రభుత్వం ప్రతీ రైతును ఆదుకోవాలి

-మొదటిపేజీ తరువాయి

ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఆదుకోకపోతే రైతుల కోసం పోరాటం చేస్తామన్నారు. అనంతరం, వైఎస్ జగన్ మాట్లాడుతూ.. ఇలాంటి సమయంలో ప్రభుత్వం మానవత్వంతో వ్యవహరించాలి. కూటమి ప్రభుత్వంలో ఉచిత పంటల బీమాను ఎత్తేశారు. చంద్రబాబు ప్రభుత్వంలో రైతులకు సున్నా వడ్డీ రుణాలు కూడా అందడం లేదు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్స్యూరెన్స్ ఇవ్వాలి. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకే ఈ పర్యటన. అకాల వర్షాల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులపై కూటమి ప్రభుత్వం కపట ప్రేమ చూపుతోంది. వర్షాలు, గాలులతో పంట నష్టం తీవ్రంగా ఏర్పడింది. నెల కింద రూ.26వేలు ధర పలికితే ఇప్పుడు ఎవరూ కొనడం లేదు. వైఎస్సార్‌సీపీ హయాంలో ఉచిత పంటల బీమా రైతులకు హక్కుగా ఉండేది. మన వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రతీ రైతుకు న్యాయం చేశాం. అరటి సాగులో రాష్ట్రంలోనే పులివెందుల నంబర్ వన్ స్థానంలో ఉంది. మా ప్రభుత్వంలో రూ.25కోట్లతో ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజ్‌లు ఏర్పాటు చేశాం. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజ్‌లు కూడా వాడుకోలేకపోతున్నారు. యూజర్ ఏజెన్సీకి అప్పగించి ఉంటే నష్టం జరిగేది కాదు. మళ్లీ అధికారంలోకి వచ్చేది మేమే. మళ్లీ ప్రతీ రైతు కళ్లలో ఆనందం కనిపించేలా చేస్తాం. అధికారంలోకి వచ్చాక ఇన్స్యూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తాం' అని రైతులకు హామీ ఇచ్చారు.

**అకాల వర్షానికి భారీ నష్టం..**

శనివారం రాత్రి భారీ ఈదురుగాలులతో కూడిన వర్షానికి అరటి తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వైఎస్సార్, ఉమ్మడి అనంతపురం జిల్లాల్లో ఉద్యాన పంటలకు అపార నష్టం వాటిల్లింది. 4 వేలకు పైగా ఎకరాల్లో కోతకు సిద్ధంగా ఉన్న అరటి పంట నేలకొరిగింది. రెండు జిల్లాల్లోనూ వందలాది



మంది రైతులు తీవ్రంగా నష్టపోయారు. వైఎస్సార్ జిల్లా లింగాల మండలంలోని పలు గ్రామాల్లో శనివారం రాత్రి ఈదురు గాలులతో కూడిన భారీవర్షం కురవడంతో 2,460 ఎకరాల్లో అరటి పంట కూలిపోయిందని, 827 మంది రైతులు తీవ్రంగా నష్టపోయినట్టు ప్రాథమికంగా అంచనా వేశామని ఉద్యాన శాఖ అధికారి రాఘవేంద్రారెడ్డి చెప్పారు.

**అనంతపురం జిల్లాలో 1,400 ఎకరాల్లో అరటికి నష్టం**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో శనివారం సాయంత్రం నుంచి కురిసిన అకాల వర్షం అరటి, మొక్కజొన్న, బొప్పాయి పంటలను దెబ్బతీసింది. గంటకు 40 కిలోమీటర్ల వేగంతో వీచిన ఈదురుగాలులకు పంటలు నేలవాలాయి. పుట్లూరు, యల్లనూరు, శింగనుమల, పెద్దవడుగూరు, యాడికి మండలాల్లో సుమారు 1,400 ఎకరాల్లో అరటి పంట పూర్తిగా ధ్వంసమైందని ఉద్యాన శాఖ డిప్యూటీ డైరెక్టర్ నరసింహారావు తెలిపారు. దీనివల్ల వందలాది మంది రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. అదేవిధంగా 47 మందికి చెందిన 87.5 ఎకరాల్లో మొక్కజొన్న దెబ్బతిన్నట్లు వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా తాడిమర్రి, ముదిగుబ్బ మండలాల్లో అరటి తోటలు దెబ్బతిన్నాయి. తాతిరెడ్డిపల్లె, కోమన్నూతల, ఎగువపల్లె, వెలిదండ్ల, పెద్దకుడాల, కె.చెర్లోపల్లె, రామన్నూతనపల్లె, గుణకణపల్లె, లింగాల తదితర గ్రామాల్లో అరటి పంటలు నేలకూలాయి.

# పోసాని తర్వాత విడదల రజనీ?

**గుంటూరు :** మాజీ మంత్రి విడదల రజనీపై ఏసీబీ కేసు నమోదయింది. ఆమెను త్వరలోనే అరెస్ట్ చేసే అవకాశాలున్నాయని తెలిసింది. ఏసీబీ కేసులో విడదల రజనీతో పాటు మరికొందరిపై కూడా కేసులు నమోదయ్యాయి. విజిలెన్స్ అధికారులను పంపించి బెదిరించి యడ్లపాడులోని స్టోన్ క్రషర్ నుంచి 2.20 కోట్ల రూపాయలు విడదల రజనీ బ్యాచ్ వసూలు చేసిందని ఏసీబీ ఆరోపిస్తుంది. రజనీతో పాటు ఐపీఎస్ అధికారి పల్లె జాషువాతా? పాటు మరికొందరిపైన కూడా కేసులు నమోదు చేశారు. అనేక సెక్షన్లకింద నమోదయిన ఈకేసుల్లో ఏ2 నిందితురాలిగా విడదల రజనీ ఉన్నారు. విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఇచ్చిననివేదిక ను ఆధారంగా చేసుకుని కేసు నమోదయింది. ఎక్కేది ఎప్పుడంటే? 2.20 కోట్లు తీసుకుని... 2020లో ఈ ఘటన జరిగిందని అధికారులు చెబుతున్నారు. స్టోన్ క్రషర్ ను క్లోజ్ చేయకుండా ఉండాలంటే తమకు 2.20 కోట్ల రూపాయలు చెల్లించాలని బెదిరించడంతో దాని యజమానులు చలపతిరావు, నంబూరి శ్రీనివాసరావులు రజనీని కలిసి చర్చించారు. తర్వాత రజనీ అనుచరులకు ఆ డబ్బులు చెల్లించినట్లు ఆధారాలున్నాయని ఏసీబీ అధికారులు తెలిపారు. డబ్బులు ఇవ్వడం ఆలస్యమయిందని భావించి, ఆగ్రహించి రజనీ విజిలెన్స్ అధికారుల చేత స్టోన్ క్రషర్ పై దాడులు కూడా నిర్వహించి దాని యజమానులను భయభ్రాంతులకు గురి చేసినట్లు కూడా ఫిర్యాదు అందింది. ఎవరి అనుమతి లేకుండానే విచారణ చేసిన అప్పటి ఐపీఎస్ అధికారి పల్లె జాషువాను కూడా ఈకేసులో నిందితులుగా చేర్చారు.స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించి యాభై కోట్ల రూపాయలు జరిమానా చెల్లించాల్సి ఉంటుందని, నిబంధనలకు విరుద్ధంగా స్టోన్ క్రషర్ ను నిర్వహిస్తున్నారని విజిలెన్స్ అధికారుల బెదిరింపులకు దిగారన్నఆరోపణలున్నాయి. దీంతో భయపడిన స్టోన్ క్రషర్ యజమానులు రజనీని కలసి తమకు జరిమానా పడకుండా సాయంచేయాలని కోరగా, అందుకు ప్రతిగా 2.20 కోట్ల రూపాయలు తీసుకున్నారన్న ఆరోపణలపై ఇప్పుడు ఏసీబీ కేసు నమోదు చేసింది. విడుదల రజినీతో పాటు అప్పటి గుంటూరు ఆర్వీఈవో, ఐపీఎస్ అధికారి పల్లె జాషువాతో పాటు మరికొందరిపై ఏసీబీ కేసు నమోదు చేసింది.



ఆరోపణలు రాగా తొలుత విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు ఫిర్యాదు అందింది. దీంతో ఆ విభాగానికి చెందిన డైరెక్టర్ జనరల్ హరీష్‌కుమార్ గుప్తా విచారణకు ఆదేశించారు. విచారణ పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక అందించారు. ఆ నివేదిక సిఫార్స్ మేరకు ప్రభుత్వం ఏసీబీ విచారణకు ఆదేశించింది. ఈ క్రమంలోనే ఏసీబీ అధికారులు ఇందుకు సంబంధించి ప్రాథమిక దర్యాప్తు పూర్తి చేశారు.లంచం తీసుకోవడం, అనుచిత లబ్ధి కలిగించడం, నేరపూరిత కుట్ర, బెదిరింపు తదితర అభియోగాలపై అవినీతి నిరోధక చట్టంలోని 7, 7ఏ, ఐపీసీలోని 384, 120బీ సెక్షన్ల మీద కేసు పెట్టినట్లు తెలుస్తోంది. ఇందులో ఏ1గా విడదల రజిని, ఏ2గా ఐపీఎస్ అధికారి పల్లె జాషువా, ఏ3గా విడదల రజిని మరిది అయిన విడదల గోపి, ఏ4గా రజిని పీఏ దొడ్డ రామకృష్ణలను నిందితులుగా చేర్చింది. బెదిరింపులు, అక్రమ వసూళ్ల పై తొలుత విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్స్ కు ఫిర్యాదు అందగా.. ఆ విభాగం డైరెక్టర్ జనరల్ హరీష్‌కుమార్ గుప్తా విచారణ జరిపించి, ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. ఏసీబీ డైరెక్టర్ జనరల్ అతుల్ సింగ్ ప్రాథమిక దర్యాప్తు చేశారు. ఆధారాలు లభించడంతో కేసు నమోదు చేశారు.కేసు విషయానికి వస్తే.. '2020 సెప్టెంబరు 4న పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం విశ్వనాథుని కండ్రిక గ్రామంలోని శ్రీ లక్ష్మి బాలాజీ స్టోన్ క్రషర్ కండ్రికను అప్పటి చిలకలూరిపేట ఎమ్మెల్యే విడదల రజిని పీఏ దొడ్డ రామకృష్ణ సందర్శించారు. స్టోన్‌క్రషర్‌పై దాడులు చేయకుండా, స్టోన్ క్రషర్ ను మూయించకుండా ఉండాలంటే రజినిని కలవాలని ఆదేశించారు. దీంతో దాని యజమానులు నల్లపనేని చలపతిరావు, నంబూరి శ్రీనివాసరావు రజిని ఆఫీసుకు వెళ్లి కలిశారు. వ్యాపారం సజావుగా జరగాలంటే అడిగినంత డబ్బులివ్వాల్సిందేనని, మిగతా విషయాలన్నీ తన పీఏ రామకృష్ణతో మాట్లాడాలని రజిని వారికి హుకుం జారీ చేశారు. వారిద్దరూ రామకృష్ణను కలవగా ఆయన రూ.5కోట్లు డిమాండ్ చేశారు. ఆ తర్వాత వారం రోజులకే సెప్టెంబర్ 10న అప్పటి గుంటూరు రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి (ఆర్‌వీఈవో)గా ఉన్న ఐపీఎస్ అధికారి పల్లె జాషువా తన బృందంతో శ్రీ లక్ష్మీబాలాజీ స్టోన్‌క్రషర్‌లో తనిఖీలకు వెళ్లారు. ఆ స్టోన్ క్రషర్‌పై ఎవరూ ఫిర్యాదు చేయకుండానే హడావుడి చేశారు. అప్పటి విజిలెన్స్ డీజీ అనుమతి కూడా తీసుకోలేదు. విజిలెన్స్ మెయిన్ ఆఫీసుకు ఈ తనిఖీల గురించి సమాచారమే ఇవ్వలేదు. విచారణలో వెల్లడైన అంశాలతో నివేదిక రెడీ చేశారు.జాషువా ఆదేశాలతోనే తామంతా తనిఖీల్లో పాల్గొన్నామని మిగతా అధికారులను ఏసీబీకి తెలిపారు. ఎఫ్ఐఆర్ లో కూడా విడదల రజనీ ప్రమేయం ఉన్నట్లు పేర్కొన్నారు. దీంతో విడదల రజనీ చుట్టూ ఉచ్చు బిగుసుకుంటున్నట్లే కనపడుతుంది. పోసాని బెయిల్ పై బయటకు రావడంతో తర్వాత ఇక జైలుకు వెళ్లేది విడదల రజనీ అంటూ సోషల్ మీడియాలో పోస్టింగ్ లు కనపడుతున్నాయి.

భయపడను...లొంగను

తనపై నమోదయిన కేసులపై మాజీ మంత్రి విడదల రజనీ స్పందించారు. తనపై అక్రమ కేసులు బనాయించారని అన్నారు. బీసీ మహిళ రాజకీయంగా ఎదిగితే కూటమి ప్రభుత్వం తట్టుకోలేకపోతుందన్నారు. తనపై నమోదయిన కేసులన్నీ అక్రమ కేసులేనని, రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగంగానే కేసులు నమోదు చేశారని విడదల రజని అన్నారు. అక్రమ కేసులకు తాను భయపడనని, న్యాయపోరాటం చేస్తానని విడదల రజనీ తెలిపారు. ఆధారాలు లేకుండా తనపై కేసులు నమోదు చేశారంటూ విడదల రజనీ ధ్వజమెత్తారు. కేసులకు భయపడి తాను రాజకీయంగా లొంగిపోనని తెలిపారు. తాను వైసీపీలోనే ఉంటూ పోరాటం సాగిస్తానని విడదల రజనీ స్పష్టం చేశారు. తప్పు చేయనప్పుడు ఎవరికీ భయపడాల్సిన పనిలేదని విడదల రజనీ అన్నారు.

## వైజాగ్ ఐపీఎల్ మ్యాచ్ లో సందడి చేసిన గవర్నర్ అబ్దుల్ నజీర్



-మొదటిపేజీ తరువాయి

జరిగిన ఢిల్లీ క్యాపిటల్స్ వర్సెస్ లక్నో సూపర్ జెయింట్స్ క్రికెట్ మ్యాచ్ ను వీక్షించేందుకు విచ్చేసిన గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్, సమీరా నజీర్ దంపతులకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) , ఎసిఎ కార్యదర్శి రాజ్యసభ ఎంపి సానా సతీష్, ఎసిఎ కోశాధికారి దండమూడి శ్రీనివాస్ లతో కలిసి పుష్పగుచ్ఛం అందించి ఘనస్వాగతం పలికి జ్ఞాపికను కూడా బహుకరించారు. అనంతరం గవర్నర్ దంపతులతో కలిసి క్రికెట్ మ్యాచ్ వీక్షించారు. తమ ఆహ్వానాన్ని మన్నించి క్రికెట్ మ్యాచ్ వీక్షించేందుకు వచ్చిన గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ కు ఎపిఎ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) రాష్ట్ర కార్యదర్శి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబుసోషల్ మీడియా ద్వారా దన్యవాదములు తెలిపారు.

## విశాఖలో 30 మంది అనాథ చిన్నారులకు ఐపీఎల్ మ్యాచ్ చూసే అవకాశం కల్పించిన ఎసిఎ



**అంకుశం న్యూస్ విశాఖపట్నం మార్చి 24** ఐపీఎల్ లీగ్ లో భాగంగా సోమవారం వైజాగ్ ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో జరిగిన ఢిల్లీ క్యాపిటల్స్ వర్సెస్ లక్నో సూపర్ జెయింట్స్ క్రికెట్ మ్యాచ్ ను గ్రౌండ్ లో వీక్షించే అవకాశం ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఎసిఎ) 30మంది అనాథ చిన్నారులకు కల్పించింది. వైజాగ్ లోని పాపా హోమ్ అనాథ శరణాలయానికి 30 టికెట్లు తన సొంత నిధులతో కొని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అందజేసింది. మ్యాచ్ ను వీక్షించేందుకు విచ్చేసిన చిన్నారులకు ఎసిఎ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), ఎసిఎ కార్యదర్శి రాజ్యసభ ఎంపి సానా సతీష్, ఎసిఎ కోశాధికారి దండమూడి శ్రీనివాస్ చిన్నారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కావాల్సిన సదుపాయాలు దగ్గరుండి చూశారు. కాసేపు వారితో సరదాగా కబుర్లు చెప్పారు. తమకు మ్యాచ్ చూసే అవకాశం కల్పించిన ఎసిఎ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కార్యదర్శి సానా సతీష్ కుఆ చిన్నారులు కృతజ్ఞతలు తెలిపారు

## తాగునీటి ఎద్దడి కన్పించకూడదు

-మొదటిపేజీ తరువాయి

తప్పనిసరిగా తాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. అడవుల్లో అగ్నిప్రమాదాలు, కార్చిచ్చులపై అప్రమత్తంగా ఉండాలని, డ్రోన్లతో పర్యవేక్షించాలని సూచించారు. ఉదయం 6 గంటల నుంచి 11 గంటల లోపు ఉపాధి హామీ కూలీలు పనులు ముగించుకుని ఇంటికి చేరుకునేలా చూడాలన్నారు. ప్రజలు, ఉపాధి కూలీలు, ప్రయాణికులు వడదెబ్బ బారిన పడకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. అదేవిధంగా మున్సిపల్ కార్మికులకు మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటలలోపు బయట ప్రాంతాల్లో పని అప్పగించకుండా చూడాలని సూచించారు. అన్ని ఆసుపత్రుల్లో బెడ్లు, వైద్యులు, వడదెబ్బకు ట్రీట్మెంట్ అందించే అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.

## పార్లమెంటులో అరకు కాఫీ స్టాల్స్ ప్రారంభం

-మొదటిపేజీ తరువాయి

28 వరకు స్టాల్స్ ఏర్పాటుకు అవకాశం కల్పించింది. ఎంపీలు అల్పాహారం తీసుకునే సంగం కాంటీన్‌లో గిరిజన కోఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసింది. లోకసభ కాంటీన్‌లో పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అరకు స్టాల్ ప్రారంభించారు. రాజ్యసభ కాంటీన్‌లో వాణిజ్య వ్యవహారాల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జోయల్ ఓరం, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, టీడీపీ, బీజేపీ ఎంపీలు హాజరయ్యారు.
ఎంపీ కలిశెట్టి మాట్లాడుతూ.. పార్లమెంట్‌లో అరకు వ్యాలీ కాఫీ స్టాల్స్ సోమవారం ఏర్పాటు అయ్యాయని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. తూర్పు కనుమల నుండి భారత దేశ పార్లమెంట్ వరకు అరకు వ్యాలీ కాఫీ ప్రస్థానం దేశంలో ప్రతి ఒక్కరికీ తెలుస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఏపీ రాష్ట్ర గిరిజనుల కష్టాన్ని ప్రపంచం గుర్తించబోతుందని, వారి స్వహస్తాలతో పండించిన కాఫీ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యానికి నిలయమైన భారత పార్లమెంట్‌లో ఎంపీలు అందరినీ అమోఘమైన రుచితో మైమరపించబోతుందన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు బ్యాంకు అకౌంట్‌లో పింఛన్ జమ

**అమరావతి :** ఇంటికి దూరంగా ఉంటూ వివిధ ప్రాంతాల్లో వసతి గృహాలు, కళాశాలల్లో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు ఇక నుంచి పింఛన్ వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, వయోవృద్ధులు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం మంత్రి అధ్యక్షతన వెలగపూడి సచివాలయంలో సీనియర్ సిటిజన్స్ స్టేట్ కౌన్సిల్ 2 వ సమావేశం, స్టేట్ అడ్వైజరీ బోర్డ్ ఆన్ డిజాబులిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వయో వృద్ధుల ఆరోగ్య సంరక్షణ, వృద్ధాశ్రమాల ఏర్పాటు, సామాజిక భద్రత పింఛన్లు, గ్రామ వార్డు సచివాలయాల ద్వారా డిజిటల్ కార్డుల పంపిణీ,

# రాష్ట్రంలో పండ్ల తోటల రైతులను ఆదుకోండి.

ఒక ఎకరంకు లక్ష రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలి.

, డా. పోతుల నాగరాజు విజ్ఞప్తి.

**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 24:** రాష్ట్రంలో పండ్ల తోటల రైతుల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. ఒక వైపు అకాల వర్షాలు, మరొక వైపు తీవ్ర మైన ఎండలకు, ఇంకొక వైపు మార్కెట్ లలో దళారుల మోసాలు, గిట్టుబాటు ధర లేక పెట్టిన పెట్టుబడి రాకపోతే రైతు జీవనం దిన దిన గండంగా మారుతూ అప్పుల పాలు అవుతూ చివరికి ఆత్మ హత్య ల వైపు మెగ్గు చూపు తున్నారు. ఈ పరిస్థితి నుంచి రైతు ను గట్టింకించే బాధ్యతను ప్రభుత్వం తీసుకొని రైతులను ఆదుకోవాలని, ముక్యంగా రాయలసీమ జిల్లాలో రైతులు సరైన నీటి పారుదల లేక కూడా అనేకమంది రైతులు తమ పండ్ల తోటలను ఎండ బెట్టు కోవడం జరుగుతుంది. ఇలా అనేక ఇబ్బంందు లను రైతులను ఆదుకోవాలని అకాల వర్షాలకు దెబ్బ తిన్న పండ్ల తోటల రైతులకు ఒక ఎకరానికి ఒక లక్ష రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని, అలాగే చీని రైతులకు ప్రభుత్వం గిట్టుబాటు ధర టన్ను చీని కాయలకు 60వేలు ధర నిర్ణయించాలని, అరటి టన్నుకు 30వేల రూపాయలు నిర్ణయించాలని, మామిడి, బొప్పాయి, దానిమ్మ రైతు లకు గిట్టుబాటు ధర తో పాటు, పంటలు నష్ట పోయిన రైతు కు ఎకరంకు ఒక లక్ష రూపాయలు చొప్పున నష్ట పరిహారం వ్యవసాయ శాఖ ద్వారా, ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం తరుపున అన్ని వర్గాల రైతు లకు వ్యవసాయ యంత్రాలను 90%శాతం సబ్సిడీ తో ఇవ్వాలని, పనికి ఆహార పతకంను వ్యవసాయంకు అను సంధానం చేయాలని, రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు, రైతు పరిరక్షణ సమితి అధ్యక్షులు. డా. పోతుల నాగరాజు , రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు



## ప్రతి రైతునూ ఆదుకుంటాం: మంత్రి అచ్చెన్న




AP: వడగండ్ల వాన వల్ల నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు భరోసా కల్పించారు. 'ఐదేళ్ల పాటు రైతులను అన్ని విధాలా ఇబ్బందులు పెట్టిన మాజీ సీఎం జగన్ ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారు. మీ పాలనలో రైతులకు రాయితీలు లేవు. ఎరువులు సక్రమంగా అందలేదు. సూక్ష్మ సేద్యం లేదు. వ్యవసాయ యాంత్రీకరణ లేదు. అన్ని రకాలుగా రైతులకు నష్టం కలిగించింది వైసీపీ ప్రభుత్వమే' అని ట్వీట్ చేశారు.

## అద్దంకి వారి పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న దారపనేని



**కనిగిరి మార్చి 24 అంకుశం న్యూస్:** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పోతవరం గ్రామ వాస్తవ్యులు అద్దంకి నాగమల్లేశ్వరరావు శ్రీమతి లక్ష్మి దంపతుల కుమార్తె విజయలక్ష్మి పుష్పాలంకరణ వేడుక విజయవాడలోని వారి స్వగృహం నందు ఘనంగా నిర్వహించారు. ఈ పుష్పాలంకరణ వేడుకలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని విజయలక్ష్మిని అక్షింతలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అద్దంకి ఉమామహేశ్వరరావు, ప్రకాష్, చిన్నారావు, తిరుపాలు, మాల్యాద్రి, మల్లికార్జున, మహేష్, నాగరాజు, చీర్లదిన్నె సుబ్బారావు, నాగభూషణం అద్దంకి వారి కుటుంబ సభ్యులు, నాదెళ్ల వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని విజయలక్ష్మిని అక్షింతలతో ఆశీర్వదించారు.

# అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలి.





- అకాల వర్షాలు తో నష్టపోయిన పంటల అంచనా నివేదికలు త్వరితగతిన తయారు చేయాలి.

- జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

**అంకుశం న్యూస్ అనంతపురం, మార్చి 24 :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆర్జీలను స్వీకరించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో పాల్గొన్న డిఆర్ఓ ఏ.మాలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ జి.రామకృష్ణారెడ్డి, డిప్యూటీ కలెక్టర్ లు తిప్పేనాయక్, ఆనంద్,రామ్మోహన్ డిఎం సివిల్ సప్లై అధికారి రమేష్ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 419 ఆర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే శనివారం సాయంత్రం ఉమ్మడి అనంతపురం జిల్లా నందు అకాల వర్షాలు వడగళ్ల వానతో జిల్లాలో అనేక చోట్ల ఉద్యానవన పంటలు నష్టం వాటిల్లిందని ముఖ్యంగా చేతికొచ్చిన అరటి పంటను రైతులు కోల్పోవడం జరిగిందని ఈ విషయమై జిల్లాకు చెందిన ఇద్దరు రైతులు ఆత్మహత్యాయత్నం చేసుకున్నారని, ఈ విషయమై ముఖ్యమంత్రివర్యులు అకాల వర్షాల వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతుల్ని అన్ని విధాల ఆదుకుంటామని అన్నదాతలు ఎవరు ఆందోళన చెందొద్దని రైతులకు భరోసా కల్పించడం జరిగిందని అదేవిధంగా క్షేత్రస్థాయిలో ఉద్యానవన, వ్యవసాయ, సిరికల్చర్, రెవిన్యూ అధికారులు సమన్వయం చేసుకొని పంట నష్టాన్ని అంచనా వేసి వెంటనే నివేదికలు తయారుచేసి ప్రభుత్వానికి అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, అవసరమున్నచోట్ల సచివాలయ సిబ్బందిని, వీఆర్వోలను, అగ్రికల్చర్ అసిస్టెంట్లను తదితర సిబ్బందిని ఈ పనులకు ఉపయోగించుకోవాలని అధికారులకు జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. పంటలు నష్టపోయిన రైతులు అధైర్య పడవద్దని వారికి అన్ని విధాల ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని వారిలో భరోసా కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రామచంద్రారెడ్డి, సిపిఓ అశోక్ కుమార్, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, హౌసింగ్ పిడి సైలజ, ఎల్డిఎం నర్సింగరావు, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, డిపిఓ నాగరాజు నాయుడు, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఐసిడిఎస్ పిడి నాగమణి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డా.ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, డిసిహెచ్ఎస్ పాల్ రవికుమార్, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వినోద్, సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, డ్వామా పీడీ సలీమ్ భాష, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్సీ శేషాద్రి శేఖర్, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, సర్వే ఏడి రూప్ల నాయక్, పశు సంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, డీసీఓ అరుణకుమారి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పిటీషన్లకు సత్వరమే న్యాయం చేయండి

'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్

పోలీస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)కు 63 పిటీషన్లు



**అంకుశం క్రైమ్ ప్రతినిధి అనంతపురం మార్చి 24:** అనంతపురం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించేప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని లిజిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు లి జిల్లాలోని పోలీసు అధికారులను ఆదేశించారు. స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక'(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంలో ప్రజలు 63 పిటీషన్లు అందజేశారు. జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారులతో ఎస్పీ గారు స్వయంగా మాట్లాడి, వారి సమస్యను విని, సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా జిల్లా ఎస్పీ పి జగదీష్ఆదేశాలు జారీ చేసి, వారి సమస్యను పరిష్కరించాలని సూచించారు. 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ గారు పోలీసు అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, మహిళా విభాగం డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా పాల్గొన్నారు.

# టిటిడి ఆస్తుల పరిరక్షణే ప్రథమ బాధ్యత

- అన్ని రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాలు

- టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు





**అంకుశం ప్రతినిధి తిరుమల మార్చి 24:** శ్రీ వేంకటేశ్వర స్వామి భక్తులందరికీ శ్రీ విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు. స్వామి వారి దయ, ఆశీస్సులతో ప్రపంచంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థిస్తున్నట్లు టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 21వ తేదీన తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసిన సందర్భంగా పలు ప్రధాన అంశాలపై స్పష్టత ఇచ్చారు. ముఖ్యమంత్రి గారి సూచనల మేరకు వాటిపై టిటిడి బోర్డు పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. చైర్మన్ బి ఆర్ నాయుడు మీడియాకు వివరించారు బిఆర్ నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ముంతాజ్ హెూటల్స్‌కు ఇచ్చిన భూ కేటాయింపులను రద్దు చేస్తున్నట్లు సిఎం ప్రకటించారు.

- భవిష్యత్తులో తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) పరిధిలోని శ్రీవారి ఏడు కొండలకు ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో ఎలాంటి వ్యాపార కార్యకలాపాలు చేపట్టకుండా నిర్దిష్టమైన కార్యాచరణ అమలు చేస్తున్నాము.
- ఇప్పటికే ఏడు కొండల ఆనుకుని వున్న భూముల్లో వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రభుత్వ విభాగాలకు చెందిన భూములను టిటిడి స్వాధీనం చేసుకుని, వాటికి ప్రత్యామ్నాయంగా చూపడానికి, ఈ అంశంపై తదుపరి చర్యల కొరకు ప్రభుత్వానికి నివేదిస్తాం.
- ముందుముందు శ్రీవారి ఏడు కొండలకు ఆనుకుని వున్న భూములలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు మాత్రమే జరిగేలా ధార్మిక చట్టాల్లో సవరణలు తీసుకొస్తాము.- శ్రీవారికి దేశ వ్యాప్తంగా ఉన్న ఆస్తులను పరిరక్షించడం, వాటిని సద్వినియోగపరచడం ప్రధాన లక్ష్యంగా విస్తృత చర్యలు చేపడుతున్నాము.
- న్యాయస్థానాల్లో వివాదాల్లో ఉన్న స్వామివారి ఆస్తుల వివాదాలను వేగంగా విచారణ ప్రక్రియ పూర్తి అయ్యి సద్వినియోగంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేయడం జరుగుతుంది.
- శ్రీవారి పవిత్ర భూమిలో ఒక్క అంగుళం కూడా అనధికార ఆక్రమణలు ఉండకుండా చర్యలు తీసుకుంటాం.
- టిటిడిలో విధులు నిర్వహించే ఉద్యోగులు అందరూ హిందూ ధర్మానుసారం మాత్రమే ఉండేలా చర్యలు చేపడుతున్నాం. ప్రస్తుతం విధుల్లో ఉన్న ఇతర మతస్థులను వారి హెూదాకు తగినట్లుగా, వారి మనోభావాలకు భంగం కలగకుండా వివిధ ప్రత్యామ్నాయ పద్ధతుల ద్వారా వారిని బదిలీ లేదా విఆర్ఎస్ ఇచ్చేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుంది.- దేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానుల్లో టిటిడి ఆలయాలు నిర్మించేందుకు ధృడ సంకల్పంతో కార్యాచరణ అమలు చేస్తున్నాం.- ఇందుకోసం అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆయా రాజధానుల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణం కోసం భూమి కేటాయించాలని కోరుతూ లేఖలు రాశాం.- భూమి కేటాయింపులు అనుసరించి వేగంగా అన్ని రాష్ట్రాల రాజధానులలో శ్రీవారి ఆలయాల నిర్మాణాన్ని మొదలు పెడతాము.- రాష్ట్రంలోని చిన్న చిన్న పట్టణాలు, గ్రామాలు, దళిత వాడల్లో ఆర్థిక స్థోమత లేక నిర్మాణంలో ఆగిపోయిన దేవాలయాలను, శిధిలావస్థకు చేరిన దేవాలయాలను పునరుద్ధరించాలని నిర్ణయించాము.- కొత్త దేవాలయాల నిర్మాణ ప్రతిపాదనలకు కూడా ఆర్థిక సహకారం అందిస్తాం. ఈ కార్యక్రమాల కోసం శ్రీవాణి ట్రస్టు నుంచి ఆర్థిక సాయం అందించి, రాష్ట్రంలో దేవాలయాల పునరుద్ధరణ మరియు నిర్మాణ కార్యక్రమాలను వేగంగా పూర్తి చేయిస్తాము.- ఈ ప్రక్రియకు టిటిడి అధిక ప్రాధాన్యత ఇస్తూ.. నిరంతరాయంగా, ఎక్కడా రాజీపడకుండా దేవాలయాల అభివృద్ధి కార్యక్రమాల ద్వారా రాష్ట్రం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లేలా చర్యలు చేపట్టడం జరుగుతుంది.
- ఇటీవల అమరావతిలో శ్రీవారి కళ్యాణ మహెూత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. అదేవిధంగా రాష్ట్రంలో అన్ని దేవాలయాల్లో శ్రీవారి కళ్యాణాలు వైభవంగా నిర్వహించేందుకు చర్యలు చేపడతాం.ఈ సందర్భంగా రాష్ట్రముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి టిటిడి ధర్మకర్తల మండలి ధన్యవాదాలు తెలియజేస్తున్నది.

ఈ సమావేశంలో టిటిడి ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జెఈవో వీరబ్రహ్మం, పలువురు బోర్డు సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ దోర్లమ్మ అమ్మ వారి తీర్థానానికి సంబంధించిగోడ పత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 24:** అనపర్తి మండలం రామవరంలో జరిగిన కార్యక్రమంలో మార్చి 30,31వ తేదీలలో పేరారామచంద్రపురం గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ దోర్లమ్మ అమ్మ వారి తీర్థ మహెూత్సవం సందర్భంగా ఆహ్వాన పత్రికను, గోడ పత్రికను ఆవిష్కరణ చేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి మండలం NDA నాయకులు, పేరారామచంద్రపురం గ్రామ NDA నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తులు తయారు చేసిన కోటి పార్థివ శివ లింగాలు శ్రీ భూకైలాస, ధార్మిక సేవా సంస్థలకు అందించిన ఎమ్మెల్యే నల్లమిల్లి దంపతులు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 24:** నియోజకవర్గంలో అనపర్తి మండలం కుతుకులూరులో శ్రీ పార్వతి సమేత కుటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ భగవద్గీత పారాయణ బృందం ఆధ్వర్యంలో 1,60,000 మంది భక్తులతో తయారు చేయబడిన "కోటి పార్థివ శివ లింగాలు" (బంకమట్టితో) లను శ్రీ భూకైలాస రిలీజిస్ ట్రస్ట్ మరియు భోగలింగేశ్వర ధార్మిక సేవా సంస్థ వారికి అందజేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు. ఈ కార్యక్రమంలో అనపర్తి మండలం NDA నాయకులు, కుతుకులూరు గ్రామ NDA నాయకులు, కార్యకర్తలు, కుతుకులూరు గ్రామ శ్రీ భగవద్గీత పారాయణ బృందం పాల్గొన్నారు.

## టీటీడీకి రూ.16.67లక్షలు విరాళం



**అంకుశం న్యూస్ తిరుమల మార్చి 24:** విజయవాడ కు చెందిన శ్రీ ఎన్.శ్రీరామ్ ప్రసాద్ సోమవారం శ్రీవేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10,01,116/- విరాళంగా అందించారు. కాకినాడకు చెందిన ఎలైట్ ఇన్స్ట్రుమెంట్స్ మేనేజింగ్ పార్టనర్ శ్రీ సూర్య నారాయణ రెడ్డి రూ.6,66,000 టీటీడీకి విరాళంగా అందించారు. ఈ మేరకు తిరుమలలోని అన్నమయ్య భవన్ లో టీటీడీ చైర్మన్ శ్రీ బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీలను అందజేశారు. ఈ సందర్భంగా దాతలను టీటీడీ చైర్మన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు శ్రీమతి పనబాక లక్ష్మి పాల్గొన్నారు.

# తప్పు చేస్తే శిక్ష తప్పదు చట్ట ప్రకారం చర్యలు

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

జిల్లాలోనూ బయటపడుతున్న వైసీపీ అక్రమాలు

రాష్ట్రంలో క్రీడలకు ప్రాధాన్యత : మంత్రి సవిత





**అంకుశం ప్రతినిధి పెనుకొండ మార్చి 24:** జిల్లాకు సంబంధించి జగన్ ప్రభుత్వంలో జరిగిన స్కామ్ లు, భూ కబ్జాలు బయటకు వస్తున్నాయని, తప్పు చేసిన అక్రమార్కులందరూ చట్ట ప్రకారం శిక్షకు గురికాకతప్పదని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. రాష్ట్రంలో వైసీపీ చీటీ చిరిగిపోయిందని, కాంగ్రెస్ వైపు జగన్ చూస్తున్నారని తెలిపారు. పట్టణంలో రూ.10 లక్షలతో ఏర్పాటు చేయనున్న ఓపెన్ జిమ్ కు మంత్రి సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. జగన్ హయాంలో జరిగిన అక్రమాలు, స్కామ్ లు ఒక్కొక్కటిగా వస్తున్నాయనన్నారు. అక్రమాలకు పాల్పడిన వారందరూ చట్టపరంగా శిక్షకు గురికాతప్పదన్నారు. జిల్లాలోనూ భూ కబ్జాలు, స్కామ్ లు జరిగాయని, వాటిని వెలికితీసే పనిలో ప్రభుత్వం ఉందని అన్నారు. తప్పులు చేయకుంటే భయమెందుకని, అక్రమార్కులకు పాల్పడిన వారే భయపడతారని అన్నారు. గత జగన్ ప్రభుత్వంలో తమ పార్టీ కార్యకర్తలపై అక్రమంగా కేసులు నమోదు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తన క్రషర్ లో తానే దొంగతనం చేసినట్లు తప్పుడు కేసు పెట్టిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. తమ ప్రభుత్వంలో అక్రమాలకు, స్కామ్ లకు పాల్పడేవారిపైనే చట్టపరంగా దర్యాప్తు నిర్వహించి, కేసులు నమోదు చేస్తున్నారన్నారని తెలిపారు.

**ఆడుదాం ఆంధ్రాలో భారీ అక్రమాలు**

గత జగన్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్రాలో భారీ అక్రమాలు చోటుచేసుకున్నాయని మంత్రి సవిత ఆరోపించారు. కొద్ది రోజులుగా ఆడుదాం ఆంధ్రాలో చోటు చేసుకున్న అవకతవకలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని మంత్రి తెలిపారు.

**రాష్ట్రంలో క్రీడలకు అధిక ప్రాధాన్యం**

పెనుకొండలో మూడు జిమ్ లు ఏర్పాటుకు సీఎం చంద్రబాబునాయుడు, రాష్ట్ర క్రీడల మంత్రి రాంప్రసాద్ రెడ్డి అనుమతిచ్చారని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా రూ.10 లక్షలతో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు భూమి చేసినట్లు తెలిపారు. ఆరోగ్యకర సమాజంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని సీఎం చంద్రబాబునాయుడు నమ్మకమన్నారు. అందుకే రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. అంతర్జాతీయ క్రీడల్లో రాష్ట్రం తరపున క్రీడాకారులు రాణించాలనేది సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ఇటీవల ఏపీ లెజిస్లేటర్ స్పోర్ట్స్ మీట్ ఇందుకు ఉదాహరణ అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగానూ జిల్లాలో స్పోర్ట్స్ మీట్ లు నిర్వహించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్



**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, మార్చి 24:** శ్రీ సత్యసాయి జిల్లా లో అన్ని నియోజకవర్గాల నుంచి ప్రజలు నుంచి వచ్చేప్రతివారం పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజల నుంచి అందుతున్న వినతులకు అధిక ప్రాధాన్యతనిచ్చి లబ్దిదారుల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) సోమవారం స్థానిక కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధ్యక్షతన ప్రజల నుండి 227అర్జీలు స్వీకరించారు, ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయ సారథి, పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జిల్లా నలు మూలలా నుంచి వచ్చిన ప్రజలనుంచి వినతులు, అర్జీలను స్వీకరిం చారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచి స్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు అన్ లైన్లో నమోదు, అక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన మొత్తం- 227 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులు ఎప్పటికప్పుడు పురస్కారింబడాలన్నారు. ఈ వినతులకు అధిక ప్రాధాన్యతనిచ్చి పరిష్కరానికి అధికారులు తగిన చర్యలు చేపట్టాలన్నారు. వివిధ శాఖల్లో నమోదైన అర్జీలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అర్జీదారుని సమస్యకు తగిన పరిష్కారం చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జిఎం నాగరాజు, పట్టు పరిశ్రమ శాఖ JD పద్మావతి,APMIP PD సుదర్శన్, ల్యాండ్ సర్వే AD విజయశాంతి భాయ్ LDM రమణ కుమార్, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి, DCHO తిపేంద్ర నాయక్, సాంఘిక సంక్షేమ శాఖ ప్రతినిధి, శివరంగ ప్రసాద్, హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్టైల్స్ శాఖ అధికారి రామకృష్ణ ఆర్డబ్ల్యూఎస్ ఎస్సి ఈ మల్లికార్జునయ్య, జెడ్ ఎమ్ సహాని సోని, గ్రామ వార్డు సచివాలయం నోడల్ ఆఫీసర్, సుధాకర్ రెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ, ఫిరోజ్ బేగం , ICDS PD స్కిల్ డెవలప్మెంట్ అధికారి హరి కిరణ్,పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద ఎస్ సి పి ఆర్ మురళి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి సహదేవ, ఆర్ అండ్ బి ఎస్ సి ఈ సంజీవయ్య, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ, అమిత్ షా ల కుట్రను తిప్పి

# కొట్టాలి-కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ చైర్మన్ కామన

పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం.

రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా ముఖ్యమంత్రులు ఏకం కావాలి.




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 24:** బీజేపీ పాలిత ఉత్తరాది రాష్ట్రాలకు లబ్ధి చేకూరే విధంగానూ బీజేపీ ప్రభావం అంతగా లేని దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగే విధంగా ప్రధాని మోడీ చేస్తున్న కుట్రను దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు తిప్పి కొట్టాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కిసాన్ సెల్ చైర్మన్, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యులు కామన ప్రభాకరరావు పిలుపునిచ్చారు. దేశంలో పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన కారణంగా దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. యుపి లో ప్రస్తుతం 80 పార్లమెంట్ స్థానాలు వుంటే త్వరలో అవి 144 గా మారనున్నాయన్నారు. అయితే దక్షిణాది రాష్ట్రాల్లో మాత్రం ఈ పార్లమెంట్ స్థానాలు గణనీయంగా తగ్గిపోనున్నాయన్నారు. మొత్తంగా చూసుకుంటే ఇప్పటి వరకు 543 పార్లమెంట్ స్థానాలు ఉండగా అవి 883 స్థానాలకు పెరగను -న్నాయన్నారు. గతంలో మాజీ ప్రధాని ఇందిరా పిలుపుతో దక్షిణాది రాష్ట్రాల ప్రజలు జనాభా నియంత్రణ చేసుకోవడం జరిగిందన్నారు. అయితే ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు మాత్రం నియంత్రణ పాటించలేదన్నారు. దీన్ని అవకాశం గా తీసుకుని నియోజకవర్గాల పూర్విభజన ద్వారా ఉత్తరాది రాష్ట్రాలకు పరిస్థితిని అనుకూలంగా మార్చుకుంటున్నారని ఆరోపించారు. ఇది ప్రధాని మోడీ, అమిత్ షా ల కుట్రగా పేర్కొన్నారు. ఈ కారణంగా దక్షిణాది రాష్ట్రాల ప్రజలంతా రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబాటుతనానికి గురవుతారన్నారు. దీనిపై తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలో జే ఏ సి సమావేశం జరిగితే మన రాష్ట్రం నుండి ఒక్కరూ హాజరు కాలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి లు స్పందించి దక్షిణాది రాష్ట్రాల పోరాటంలో భాగం కావాలన్నారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు రావాలన్నారు. ప్రధాని మోడీ నీ కలిసి రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయంపై గళం విప్పాలన్నారు. ఈ సమావేశం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడవల్ల వెంకట సుబ్బారావు, పిల్లి అప్పన్న, ముగ్గుళ్ళ శ్రీనివాస్, అలమండ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు

డ్రైవర్స్ కాలనీలోని ఈద్గాలో అన్ని వసతులు కల్పించేలా చర్యలు




**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 24 :** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలో రంజాన్ కోసం అనంతపురం కార్పొరేషన్ అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశాల మేరకు పవిత్ర రంజాన్ పండుగ కోసం ఈద్గాలలో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. డ్రైవర్స్ కాలనీలో ప్రతి రంజాన్ కు ఇక్కడ వేలాది మంది ముస్లింలు తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేస్తుంటారు. ఈ నేపథ్యంలో ఈద్గా మైదానంలో అన్ని వసతులతో కూడిన ఏర్పాట్లను చేస్తున్నారు. రంజాన్ సందర్భంగా ఇప్పటికే మసీదులు, ఈద్గాలలో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని మున్సిపల్ అధికారులను ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశించారు. ఇప్పుడు రంజాన్ సమీపిస్తుండటంతో ఈద్గాలలో జరుగుతున్న పనులను ఆయన ఫోన్ ద్వారా పర్యవేక్షిస్తున్నారు. నీటి వసతితో పాటు అక్కడ అంబులెన్స్ ఇతర వసతులు కల్పించాలని ఆదేశించారు. ఇందులో భాగంగా టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి సరిపూటీ రమణ, టీడీపి నాయకుడు మణికంఠ బాబు, జిల్లా మైనార్టీ నాయకుడు జేఎం బాషా, సైఫుద్దీన్, రజాక్, కలందర్ మాజీ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు మున్వర్ తదితరులు ఈ ఏర్పాట్లను పరిశీలించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేక చొరవ తీసుకోవడం పట్ల వారు కృతజ్ఞతలు చెప్పారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఇక్కడ ఏర్పాట్లు చేస్తున్నారని మైనార్టీ నాయకులు తెలిపారు. తాము అడగకనే మైనార్టీల మీద అభిమానంతో ఎమ్మెల్యే దగ్గుపాటి ఇలా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని నాయకులు పేర్కొన్నారు.

## కోర్టు ప్రాంగణంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన అదనపు జిల్లా జడ్జి



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 24:** స్థానిక కోర్టుల ప్రాంగణంలో ఆవరణలో సోమవారం 13వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి ఎం శంకర్రావు చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవి ఎండలు తీవ్రమవుతున్న తరుణంలో ఈ చలివేంద్రం ప్రజలందరికీ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. జిల్లా కోర్టు తో పాటు సీనియర్, జూనియర్, మేజిస్ట్రేట్ కోర్టులు, తహశీల్దార్ కార్యాలయం, ఎస్.టి.ఒ. ఆఫీసు, పోలీసు స్టేషన్ వంటి కార్యాలయాలకు వచ్చే వారందరి దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రం స్థానిక బార్ అసోసియేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసామన్నారు. తొలిరోజు న్యాయమూర్తులు, న్యాయవాదులు, కక్షిదారులు, సుమారు 500 ల మందికి న్యాయమూర్తులు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కె. వెంకటేశ్వరరావు జూనియర్ సివిల్ జడ్జి నిజాం శారద అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వి. నాగేశ్వరరావు నాయక్, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పిల్లి మురళీమోహన్ వెంకటరమణ సాయిప్రసాద్ వాడ్రేవు, సంయుక్త కార్యదర్శి చిన్నం వీరెడ్డి, జూనియర్ల ప్రతినిధి పిల్లా ప్రుధ్వీ, సీనియర్ జూనియర్ మహిళా న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు..

## గ్రామ దేవత మారెమ్మ అమ్మవారిని దర్శించుకున్న కొత్తపేటఎమ్మెల్యే



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 24:** కొత్తపేట మండలం వాడపాలెంలో కొలువై ఉన్న గ్రామ దేవత మారెమ్మ అమ్మవారిని స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో త్సమా బాబు, బండారు బుల్లితాత,గణిశెట్టి పుల్లయ్యనాయుడు,బండారు వీరరాఘవులు, బండారు రాజేష్,చిక్కట్ల అబ్బు, బండారు మధు, బండారు శివరామకృష్ణ,మహిపాల అయ్యప్ప, వరగానా రాంబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.


## సనాతన ధర్మ పరిరక్షణ సమితి రెడ్డి సురేష్ శర్మని సత్కరించిన శ్రీ భగవద్గీత పారాయణ బృందం



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 24 :** అనపర్తి నియోజకవర్గం కుతుకులూరు గ్రామం లో స్థానిక శ్రీ పార్వతీ సమేత కుక్కుటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ భగవద్గీత పారాయణం బృందం ఆధ్వర్యంలో శ్రీమతి తాడి చాముండేశ్వరి సత్తిరెడ్డి దంపతులు నేతృత్వంలో శ్రీ భూకైలాస రిలీజిస్ ట్రస్ట్ బెంగళూరు మరియు భోగ లింగేశ్వర ధార్మిక ధార్మిక ట్రస్ట్ రాజమండ్రి ఆధ్వర్యంలో కోటి పార్థివ శివలింగాల యజ్ఞంలో భాగంగా చివర రోజు అనపర్తి సనాతన ధర్మ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రెడ్డి సురేష్ శర్మని పూలమాల శాలువా జ్ఞాపికలతో భవద్గీత పారాయణ బృందం ఘనంగా సత్కరించారు. కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

## సంపన్నులు, పేదలను ఒకేచోటకు చేర్చడమే పీ4 లక్ష్యం

- ఉగాది రోజున అమరావతిలో పీ4 ప్రారంభం
- మొదటి దశలో 20 లక్షల కుటుంబాలకు ప్రయోజనం
- సీఎం చంద్రబాబు వెల్లడి



**(అంకుశం, అమరావతి, మార్చి 24) :** రాష్ట్రంలో సంపన్నవర్గాల వారు పేదలకు సాయం అందించేందుకు వీలుగా ప్రభుత్వం పీ4 విధానం ద్వారా ప్లాట్‌ఫామ్ నిర్మిస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఉగాది రోజున ప్రారంభించే జీరో పావర్టీ %-% పీ4 విధానంపై సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సాయం అందించేందుకు ఎవరైనా ముందుకు రావొచ్చని, ఎవరినీ ఇందుకోసం ఒత్తిడి చేయొద్దని అధికారులకు సూచించారు. ఎన్నారైలు కూడా పీ4లో భాగస్వాములు కావొచ్చని...గతంలో తన హయాంలో చేపట్టిన జన్మభూమి తరహాలోనే పీ4 కార్యక్రమానికి కూడా ప్రజాదరణ వస్తుందనే నమ్మకం తనకు ఉందన్నారు. పేదలకు మద్దతుగా నిలిచేందుగా స్వచ్ఛందంగా ముందుకొచ్చే ఎవరైనా ఈ వేదికను వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు. పీ4 విధానంలో ప్రభుత్వ పాత్ర కేవలం ఇరువర్గాలను ఒక వేదికపైకి తీసుకురావడమేనని, ప్రభుత్వం తరపున ఎవరికీ అదనపు సాయం ఉండదని చెప్పారు. ఉన్నతవర్గాల వాళ్లు సాయానికి ముందుకొచ్చేలా వారిలో స్ఫూర్తి నింపాలని ముఖ్యమంత్రి అన్నారు. ఉగాది రోజున అమరావతిలో జరిగే పీ4 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతిగ్రామం నుంచి ఒకరైనా హాజరయ్యేలా, ప్రతి నియోజకవర్గం నుంచి ఒక బస్సు ఏర్పాటు చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. పేదరిక నిర్మూలన %-% జీవన ప్రమాణాలు పెంచడమే ప్రభుత్వ అంతిమ లక్ష్యమని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా మొదటి దశలో 20 లక్షల కుటుంబాలకు లబ్ధి కలగనుంది. రాష్ట్రంలో జీరో పావర్టీ లక్ష్యం చేరే వరకు పీ4 కార్యక్రమం నిరంతరం కొనసాగుతుంది.